18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శుక్రవారం 04 ఏప్రిల్ 2025 : పేజీలు 8

మత్తు పదార్థాలతో

# భవిష్యత్తు అంధకారం




**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్చిన్నం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఫ్యాక్షన్ జోన్ సీఐ రమణా రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సి కె దిన్నె పి.ఎస్ పరిధిలోని కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదా ర్థాల వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని,

మిగతా 4పేజీలో

విజిబుల్ పోలీసింగ్‌తో..

## ప్రజల భద్రతకు భరోసా



**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్**

విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గురువారం పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికిమించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## 15 వ తేది లోగా ఇంటర్ పరీక్షా ఫలితాలు..?

వార్త 2పేజీలో

ఎపిసోడ్-1

## ఎర్ర జెండాల మాటున..

# అక్రమాలు



ఎవరు ఎన్ని ప్లాట్లు, ఏఏ ప్రాంతాల్లో పొందారో ఒకరిపై ఒకరు తవ్వితీసుకుంటున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న సీపీఎం నేతలు, మాజీ నేతలు, ఇప్పటికీ సీపీఎం పేరు చెప్పుకుని పబ్బం గడుపుకుంటున్న నేతలు కడప నగరంలో ఏఏ ప్రాంతాల్లో ఎన్ని ప్లాట్లు పొందారో అధికారులకు నివేదించేందుకు సిద్ధపడ్డారు.

- పేదల పేరుతో స్థలాల అక్రమణ
- భగత్‌సింగ్ నగర్, ఆర్‌కే నగర్, అచార్య కాలనీల్లో..
- బోగస్ పేర్లతో కమ్యూనిస్టు నేతల మకాం
- మార్కెట్ ధర పెరగగానే విక్రయాలు
- కమ్యూనిస్టు నేతల మధ్య వివాదం..
- వెలుగు చూస్తున్న కమ్యూనిస్టుల ఆక్రమణలు
- నేడో.. రేపో సీపీఎం రాష్ట్ర నేతలు కడపకు రాక

**కడప బ్యూరో – మేజర్ న్యూస్**

కమ్యూనిస్టు పార్టీలు. పేదల పక్షాన నిలిచి పోరాడతాయి. ప్రజా సమస్యలే ప్రధాన అంజెండాగా ఆ పార్టీ నేతలు పని చేస్తారు. అధికారంలో ఎవరున్నా నిలదీయాడం వారి నైజం. ప్రజా పోరాటాలే వారి ఆయుధం. నిబద్ధతతో పనిచేస్తూ, నిజమైన ప్రజలపక్షపాతిగా కమ్యూనిస్టు పార్టీ నేతలు పనిస్తారని జనం నమ్మకం. అందుకే సామాన్య ప్రజలతో పాటు కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాలు వారి వెంట నడిచేందుకు ఇష్టపడతారు. వారి నాయకత్వానా ఆందోళనలు, నిరసనలు చేపడతారు. కానీ రానురాను పరిస్థితులు మారుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా ఆపార్టీ నేతలు పని చేస్తున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీల్లో ఏదోక స్థాయిలో పనిచేయడం కాస్త గుర్తింపు తెచ్చుకున్నాక కొందరు పార్టీ సిద్ధాంతాలు గాలికి వదిలి సొంత దుకాణం తెరుచుకోవడం అలవాటుగా మారింది. కడప జిల్లాలో ఈ తరహా వ్యవహారానికి అంతే లేకుండా పోయింది. తమకున్న ఎర్రజెండా పలుకుబడిని ఉపయోగించుకని భూకబ్జాలకు తెరలేపుతున్నారు. తమ సొంత కుటుంబ సభ్యుల పేర్లతో విలువైన భూములు, స్థలాలకు పట్టాలు చేయించుకోవడం, అవినీతి అధికారులను బెదిరించడం, దొంగచాటుగా అమ్మకాలు సాగించడం, ఉద్యమాలను అడ్డుపెట్టుకుని కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు పొందటం, అవినీతి అధికారుల నుంచి నెలవారి మామూళ్లు గుంజడం జిల్లాలోని కొంత మంది కమ్యూనిస్టు నేతలకు పరిపాటిగా మారింది. ఆయా పార్టీల్లో నేతల మధ్య నెలకొన్ని వివాదాల కారణంగా ఇవి అడపాదడపా వెలుగులోకి వస్తున్నాయి. వాస్తవ పరిస్థితులను కాస్త లోతుగా పరిశీలిస్తే విస్మయం కలిగించే నిజాలు వెలుగు చూస్తాయి. సాధాసీదాగా కనిపించే కమ్యూనిస్టు నేతలు కోట్లకు పడగలెత్తారు. ప్రజల బలహీనతలు అడ్డుపెట్టుకుని అధికారులను బెదిస్తూ వారు సాగిస్తున్న వ్యవహారాలకు అంతే లేకుండాపోతోంది.

(వార్త 2లో..)

ప్రారంభమైన

## పదవ తరగతి మూల్యాంకనం



2లో

అంకాలమ్మ గుడి విషయమై గ్రామస్తుల ధర్నా....

## చేతులెత్తేసిన ఖాజీపేట సిఐ



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం తుడుమల దిన్నె గ్రామంలో గుడి విషయమై తలెత్తిన వివాదం ఖాజీపేట పోలీస్ స్టేషన్‌కు చేరింది.. గ్రామస్తుల కథనం మేరకు తుడుములదిన్నె గ్రామస్తులు అంకాలమ్మ గుడి నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థాన నిధుల కోసం దాదాపు నాలుగు లక్షల రూపాయలు డిపాజిట్ చేశారు దానికి సంబంధించి గుడి నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వారు దాదాపు 40 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. అందులో మొదటి విడతగా 10 లక్షల రూపాయలను విడుదల చేశారు. గ్రామస్తులు గుడి నిర్మాణాన్ని మొదలుపెట్టారు . గ్రామానికి చెందిన చందా శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి గుడి చందాల విషయంలో స్థానిక శాసనసభ్యులకు గుడి విషయంలో ఆయనకు తప్పుడు సమాచారాన్ని అందించి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రావలసిన నిధులను ఆపించి వేశారు. దీంతో గ్రామస్తులు ఒకరినొకరు సహాయం చేసుకుని మరియు నిధులు వచ్చిన తర్వాత తిరిగి చెల్లిస్తామని రైతుల దగ్గర నుంచి దాదాపు 10 లక్షల రూపాయల మేరకు అప్పు తెచ్చి గుడి నిర్మాణాన్ని పూర్తి చేశారు. గత నెల 1 2 3వ తేదీన గుడి లో విగ్రహ ప్రతిష్టను చేయాలని నిర్ణయించారు

మిగతా 4పేజీలో

## ప్రారంభమైన పదవ తరగతి మూల్యాంకనం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి మూల్యాంకనం బుధవారం ప్రారంభమైనట్లు డీఈవో షేక్ షంషుద్దీన్ తెలిపారు. బుధవారం కడప మున్సిపల్ మెయిన్ హై స్కూల్ నందు పదవ తరగతి మూల్యాంకనం ప్రారంభమైనట్లు తెలిపారు. కడప జిల్లాకు దాదాపు ఒక 163024 సమాధాన పత్రాలు వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రశ్న పత్రాలను మూల్యాంకనం చేయడానికి 105 మంది చీఫ్ ఎగ్జామినర్లు 64 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు 191 మంది స్పెషల్ అసిస్టెంట్ ఎగ్జామినర్స్ ఆధ్వర్యంలో మూల్యాంకనం సజావుగా జరిగిందని తెలిపారు. మొదటి రోజు అయిన బుధవారం నాడు దాదాపు 12910 మూల్యాంకన పత్రాలను వాల్యూ షన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్లు అసిస్టెంట్ ఎగ్జామినర్లు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## 15 వ తేది లోగా ఇంటర్ పరీక్షా ఫలితాలు..?



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** ఈ విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం విద్యార్థిని, విద్యార్థులు, ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం చురుగ్గా నిర్వహిస్తున్న ఇంటర్ బోర్డు త్వరలో ఫలితాల విడుదలకు సిద్దమవు తుందని తెలుస్తుంది. దీనికి సంబంధించిన కీలక వివరాలను ఇంటర్ బోర్డు అధికారులు వెల్లడిస్తున్నారు. ఇంటర్ ఫలితాలు ఎప్పుడు విడుదల కాబోతున్నాయి, ఎక్కడ వీటిని తెలుసుకోవచ్చనే వివరాలు కుడా సూచన ప్రాయంగా ఇంటర్ బోర్డు అధికారులు తెలియ జేస్తున్నా రు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు ఈసారి వాట్సాప్ ద్వారా ఫ లితాలు చూసుకునేందుకు అధికారులు వెలుసుబాటు కల్పించారు. ఇప్పటికే అన్ని పరీక్షల ఫలితాలను వాట్సాప్ ద్వారా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంటర్ ఫలితాలను కూడా ఇదే విధానంలో విడుదల చేయబోతున్నట్లు సమాచారం. ఈ నెల 12 నుంచి 15వ తేదీ లోపు ఎప్పుడైనా ఇంటర్ ఫలితాలను విడుదల చేయబోతున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే మొదలైన ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 6 వ తేదీ లోపు పూర్తికా నుంది. ఆ తర్వాత వీటిని కంప్యూటర్లో నమోదు చేయాల్సి ఉంటుంది. దీనికి మరో ఐదారు రోజులు సమయం పడుతుందని ఇంటర్ బోర్డు అధికారులు అంచనవేస్తున్నట్లు తెలియ వచ్చింది. ఆ తర్వాత ఫలితాల విడుదలకు సిద్ధం చేస్తున్నారు. వాట్సాప్ లో విడుదల చేసే ఫలితాలు షార్ట్ మెమోలుగా ఉపయోగ పడనున్నాయి. కాబట్టి వీటిని పీడీఎఫ్ రూపంలోనే ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఇంటర్ ఫలితాలను బిఐఈఏపి.ఏపి సిఏఫ్ ఎస్ఎస్.ఇన్ (లేదా) రిజల్ట్స్ బిఐఈ.ఏపి.జి.ఓ వి.ఇన్ వెబ్ సైట్లలోనూ తెలుసుకోవచ్చని వివరిస్తు న్నారు. ఈ ఏడాది మార్చి 1 నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, అలాగే మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు రెండో సంవత్సరం పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలు రాశారు. వీరంతా ఎప్పుడా ఎప్పుడా అని పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎండ నుండి ఉపశమనం - కలిగించిన వర్షం



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండల వ్యాప్తంగా గురువారం రాత్రి 7:00 గంటల నుండి వర్షం కురుస్తుంది. ఉరుములతో, గాలులుతో వర్షం కురిసింది. మండుతున్న ఎండలకు తల్లడిల్లుతున్న ప్రజలకు ఒక్కసారిగా వర్షం కురియడంతో వాతావరణం చల్లబడడంతో ఎండ నుండి ఉపశమనం కలిగింది. ఒక్కసారిగా గాలులు ఈచడంతో మండల వ్యాప్తంగా అరటి రైతులు ఉలిక్కిపడ్డారు. అనంతరం గాలి తగ్గడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ వర్షానికి అరటి చెట్లు నాటిన రైతులకు ఎంతో మేలు చేపడుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## కుక్కల బెడద నుంచి తప్పించండి



**మైలవరం, మేజర్‌న్యూస్:** తలమంచి పట్నం పట్నం ఎస్సీ కాలనీలో కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాలనీలో దాదాపు 30 వరకు వీది కుక్కలు ఉన్నాయని వాటి వల్ల ప్రమాదం జరుగుతుందని తెలుపుతున్నారు. ఇటీవల మెయిన్ రోడ్డు పైన వాహనదారులకు వెళ్తున్నప్పుడు వాహనాలను కుక్కలు వెంట పడడం వలన వాహనదారులు కిందపడిపోవడం గాయాలు కావడం జరిగింది. అంతేకాకుండా వీధులలో కుక్కలు ఎక్కువగా ఉండటం వలన రాత్రి సమయాలలో ఎక్కువగా అరవడం వలన చాలామంది భయభ్రాంతులకు గురవుతున్నారు. వేసవి కాలంలో చిన్నపిల్లల సైతం ఇంటి దగ్గరే ఉండడం వలన ఇంకా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుపుతున్నారు. ఇటువంటి కాలంలో వీధి కుక్కల వీర స్వైరం వల్ల చాలామంది చిన్నారులు గాయపడడం మరణించడం జరిగిందని తెలుపుతున్నారు. కావున మీది కుక్కల వల్ల జరిగిన ప్రమాదాలను గుర్తుంచుకొని, జరగబోయే ప్రమాదాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ఎర్ర జెండాల మాటున.. అక్రమాలు

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టు పార్టీలు అంటే ప్రజల్లో ఒక నమ్మకం. నిజాయితీగా నిబద్ధతతో ప్రజల కోసం పోరాడతారని భావిస్తారు. కమ్యూనిస్టులు అంటేనే పోరాటం అనే భావన అన్ని వర్గాల్లో నాటుకపోయింది. అందుకు తగ్గట్టే ఆర్థిక, సామాజిక సమానత్వాల కోసమే కమ్యూనిస్టు ఉద్యమాలు జరుగుతున్నాయి. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్రరాజేశ్వరరావు మొదలు నేడు కడప జిల్లాలో సీపీఎం, సీపీఐలో కొనసాగుతన్న నేతలతో పాటు ఆపార్టీలను వీడి సొంత కుంపటిగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీని నడుపుతున్న నేతల వరకు ఇదే సూత్రాన్ని పాటించాలని భావించారు. కొంత మంది నేతలు అవే సిద్ధాంతాలు చెప్పి జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల పదవులు పొందారు. నిబద్ధతతో పనిచేస్తూ, నిజమైన ప్రజలపక్షపాతిగా పని చేస్తామని చెప్పారు. కానీ మాటలు వేరు.. చేతలు వేరుగా వ్యవహరిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలను అంటిపెట్టుకుని ప్రజల సమస్యలపై స్పందిస్తూ వారి కష్టాలు తీరేవరకు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తుంటారనే భావన ప్రస్తుతం సన్నగిల్లుతోంది. ఇటీవల కాలంలో ఆయా పార్టీల నేతల మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. పార్టీని అడ్డుపెట్టుకుని సదరు నేత ఎంత సంపాదించారు?, ఎలా సంపాదించారు?, ఆయన ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి?.. అనే చర్చ జోరుగా సాగుతోంది. ఇది కాస్త వివాదాలకు దారితీసి ఇతర పెత్తందారి పార్టీల నేతల మాదిరి రోడ్డెక్కి కుమ్ములాటలకు దిగుతున్నారు. ఇటీవల కమ్యూనిస్టు నేతల మధ్య వివాదం కాస్త ముదిరి పాకన పడింది. కమ్యూనిస్టు పార్టీలకు జిల్లా కేంద్రం ఆయువు పట్టు. జిల్లా వ్యాప్తంగా ఏ సమస్య తలెత్తినా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టు నేతలు ఇక్కడి నుంచే నిరసనలకు, ఆందోళనలు, ఉద్యమాలకు శ్రీకారం చుడతారు. ఇక్కడ నుంచే ఉద్యమ కార్యచరణ రూపొందిస్తారు. కానీ ఇక్కడి నేతల్లో ఉద్యమ స్ఫూర్తి సన్నగిల్లింది. సొంత ఆస్తులపై మమకారం పెరిగింది. ఎర్ర జెండాను అడ్డుపెట్టుకుని ఎంత సంపాదించవచ్చో ఆలోచిస్తున్నారు. అందుకు తగ్గట్టు ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. కడప నగర సమీపంలో పేదల పేరుతో ఏర్పాటు చేసిన రామకృష్ణనగర్, భగత్ సింగ్ నగర్, ఆచార్య కాలనీలతో పాటు టెలికాం నగర్ వంటి ప్రాంతాల్లో కమ్యూనిస్టు నేతలు బోగస్ పేర్లతో పదుల సంఖ్యలో పట్టాలను పొందారు. ఒక్క ప్రాంతాలో 20 నుంచి 30 సెంట్ల స్థలాన్ని తమ ఆధీనం పెట్టుకున్నారు. స్కూల్స్, కమ్యూనిటి హాల్స్, లైబ్రరీ, పార్కుల పేరుతో మరికొంత స్థలాన్ని కమ్యూనిస్టు నేతలు వారి పరిధిలో ఉంచుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని పేదలకు ఇళ్ళపట్టాలు ఇవ్వాలని, అక్కడ మౌళిక వసతులు కల్పించాలని ఆందోళన చేసేందుకు మరికొంత ప్యాకేజీ వసూలు చేస్తారు. ఇది అక్కడి లబ్ధిదారుల నుంచే ముక్కుపిండి వసూలు చేస్తారు. మౌళిక వసతులు పొందాలని కొరడంలో తప్పులేదు. కానీ కమ్యూనిస్టు నేతలు, వారి కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న స్థలాలు మొయిన్ రోడ్డులోనే ఉంటాయి. ఆ స్థలాలకు విలువ వచ్చేలా చేసుకోవడం సందరు నేతల వ్యూహం. కడప నగర సమీపంలోని భగత్‌సింగ్ నగర్, రామకృష్ణ నగర్, అచార్య కాలనీ.. ఇలా ఎక్కడ చూసినా పేదలకు ఎన్ని పట్టాలు దక్కాయో కమ్యూనిస్టులు బోగస్ పేర్లతో అన్నే ప్లాట్లు పొంది ఉన్నారు. వాటికి మంచి మార్కెట్ ధర రాగనే గుట్టుగా విక్రయాలు సాగిస్తున్నారు. కడప భగత్ సింగ్ నగర్‌లో ఈ తరహా వ్యవహారమే ప్రస్తుతం తెరపైకి వచ్చింది. ఈ కాలనీ ఏర్పాటు సమయంలో కమ్యూనిస్టు జిల్లా నేతగా కొనసాగుతున్న ఓ నేత ఆయన సతీమణి పేరుతో 0.03 సెంట్ల స్థలాన్ని 2001-02లో పట్టాగా పొందినట్లు తెలుస్తోంది. ఈ స్థలంలో స్థానికులు వినాయకుని పేరుతో దైవకార్యక్రమాలు నిర్వహించే వారని, అందువల్ల ఆస్థలాన్ని తమకే కేటాయించాలని వారు పట్టుపట్టినట్లు తెలుస్తోంది. వివాదం నుంచి తప్పించుకునేందుకు 2017లో భగత్ సింగ్ నగర్‌లో లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు సుందరయ్య స్మారక కేంద్రానికి అనుమతినిస్తూ సదరు నేత భార్య పద్మావతమ్మ సమ్మతి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీన్ని ఆధారం చేసుకుని మున్సిపల్ కార్పొరేషన్‌లో తీర్మానం చేశారు. అయితే సీపీఎం నేత ఆ స్థలం నాదే అంటూ తాజాగా మరోసారి చదును చేసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. దీంతో స్థానికులు అడ్డుకున్నారు. సీపీఎం నుంచి బయటకు వెళ్ళి సొంత కుంపటి ఏర్పాటు చేసుకున్న ఒక నేత ద్వారానే ఈ వ్యవహారం బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. ఇటీవల కమ్యూనిస్టు పార్టీల నేతల మధ్య ఆధిపత్యపోరు కాస్త వివాదంగా మారుతోంది. ఎవరు ఎన్ని ప్లాట్లు, ఏఏ ప్రాంతాల్లో పొందారో ఒకరిపై ఒకరు తవ్వితీసుకుంటున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న సీపీఎం నేతలు, మాజీ నేతలు, ఇప్పటికీ సీపీఎం పేరు చెప్పుకుని పబ్బం గడుపుకుంటున్న నేతలు కడప నగరంలో ఏఏ ప్రాంతాల్లో ఎన్ని ప్లాట్లు పొందారో అధికారులకు నివేదించేందుకు సిద్ధపడ్డారు. సీపీఎం పేరుతో ఉద్యమాలు చేయడం వాటిని అడ్డుపెట్టుకుని కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు పొందిన నేతలు లేకపోలేదు. కమ్యూనిస్టు పార్టీలో నిజాయితీగా, నిబద్ధతతో పేదల సమస్యలపై పోరాడే నేతలున్నారు. కానీ వారి నిజాయితీని కొంత మంది నేతలు అడ్డుపెట్టుకుని సంపాదనకు అలవాటు పడ్డారు. రామకృష్ణనగర్, భగత్‌సింగ్ నగర్, ఆచార్య కాలనీ, టెలికాం నగర్ వంటి ప్రాంతాల్లో ఏ నేత ఎన్ని పేర్లతో పట్టాలు పొందారు?, ఉద్యమాలు అడ్డుపెట్టుకుని ఉద్యోగాలు పొందిన నేతలు ఎవరు? వంటి పూర్తి వివరాలు బయట పెట్టేందుకు నేటి దినపత్రిక సూర్య సిద్ధంగా వుంది. మరో వైపు సీపీఎం నేతల పంచాయితీ తీర్చేందుకు రాష్ట్ర కమిటీ పేద్దలు నేడో రేపో కడపకు రానున్నారు. అయితే కొంత మంది అవినీతి కమ్యూనిస్టు నేతల అక్రమాల చిట్టాను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కొంత మంది ప్రజాఉద్యమ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

## ప్రజలతో ప్రశంసలు అందుకుంటున్న అట్లూరు ఎస్.ఐ.

### ప్రజలతో మమేకం.. శాంతి భద్రతల్లో భేష్ - బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే తనదైన ముద్ర

**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఆయనో ఫ్రెండ్లీ పోలీస్ హోదా మరిచి సాధారణ పోలీసుగా ప్రజలతో మమేకమైపోతారు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతల పర్యవేక్షణలో తనదైన శైలిని అవలంబిస్తూ పవర్ ఫుల్ అధికారిగా అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు అట్లూరు మండల ఎస్సై బి రామక్రిష్ణ ఎస్సైగా మండలంలో బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే అందరి మన్నలు పొందుతూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఉన్నతాధికారులకు ఆయనంటే ఒక నమ్మకం ఏ బాధ్యత అప్పగించిన అంకితభావంతో పనిచేయడం ఆ పనిలో పురోగతి సాధించడం ద్వారా పలు పురస్కారాలు అందుకున్నారు అట్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయి ఈ స్టేషన్ ఏర్పాటు అయినప్పటి నుంచి కూడా సమస్యాత్మక ప్రాంతాలతో ఇక్కడి అధికారులకు పెద్ద తలనొప్పిగా ఉండేది. అయితే రామకృష్ణ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ ప్రాంతాలపై అనతి కాలంలోనే పట్టు సాధించారు ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే స్పందించడం ద్వారా ఆ ప్రాంతాల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కట్టుదిట్టం చేస్తూ పర్యవేక్షించడంతో మండలంలో పవర్ ఫుల్ అధికారిగా పేరు తెచ్చుకున్నారు తద్వారా చాలా వరకు ఈ ప్రాంతాల్లో నేరాలు అదుపులోకి తీసుకు రావడంలో ఆయన పనితీరు ఏంటో మార్కు చూపించారు. అంతేకాదు లంకమల అభయారణ్యంలో లంక మల్లేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన శివరాత్రి కళ్యాణోత్సవం వంటి రోజుల్లో పోలీస్ బందోబస్తు నిర్వహించడం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులకు అసౌకర్యం లేకుండా విధులను నిర్వర్తించడంలో ఎప్పుడు లేని విధంగా ప్రజల చేత ప్రశంసలను అందుకున్నారు. ఆయన పర్యవేక్షణ ప్రత్యేకతను చాటుకుంది. ప్రధానంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలో తనకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారు తనదైన శైలిలో నిర్వహించిన విధులకు గాను ఉన్నతాధికారుల నుంచి అభినందనలు ప్రశంసలు అందుకున్నారు. ఎస్సై ఇప్పటివరకు తన సమర్థవంతమైన విధులతో ఇప్పటివరకు ఉన్నతాధికారుల నుంచి 15 పైగా రివార్డులను అందుకున్నారు అంతేకాదు స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవంలో ఉత్తమ పురస్కారాలను పలుసార్లు స్వీకరించారు ఇలా ఫ్రెండ్లీ పోలీస్‌కు అర్థం చెబుతూ అందరితో మమేకమై శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆయన ఉత్తమ పనితీరును కనబరుస్తూ అట్లూరు సబ్ ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ మేటిగా నిలుస్తూ ప్రజల నుంచే కాదు ఉన్నతాధికారుల నుంచి కూడా శభాష్ అనిపించుకుంటున్నారు మున్ముందు ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని ఫ్రెండ్లీ పోలీస్ కు మారుపేరుగా నిలుస్తూ ఆయన పనితీరుతో మరెన్నో రివార్డులను కైవసం చేసుకోవాలని అట్లూరు మండల ప్రజలు కోరుతున్నారు.



## సీనియారిటీ జాబితాలో అభ్యంతరాలను తెలిపాలి

**కడప, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్ కడప జిల్లాలోని మున్సిపల్ కార్పోరేషన్, కడప మునిసిపాలిటీ, ప్రొద్దుటూరు పరిదిలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు, తత్సమాన కేటగరీల నుండి పాఠశాల సహాయకులు, తత్సమాన కేటగిరీల నుండి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కొరకు సీనియారిటి జాబితా (ఉపాధ్యాయ సమాచార వ్యవస్థ ఆధారంగా) సబ్జెక్టుల వారీగా జిల్లా విద్యాశాఖాధికారి, కడప వారి అంతర్జాలం నందు పొందుపరచడమైందని డీఈవో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు సీనియారిటీ జాబితా నందు ఏవైనా అభ్యంత రాలు ఉంటే తేది. 04 నుండి 10 తేదీ వరకు (పనిదినములలో సాయంత్రము 05.00 గంటల లోపు వ్రాత పూర్వకముగా సరైన ఆధారాలతో జిల్లా విద్యాశాఖా ధికారి కార్యాలయము, కడప నందు సంప్రదిం చాలని సూచించారు

# ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి - మంత్రి సత్యకుమార్ యాదవ్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థిని విద్యార్థులంతా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక రాయల్ కౌంటీ రిసార్ట్ నందు వెంకటేశ్వర డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎస్వీడిసి ప్రిన్సిపాల్ ముస్తఫా కళాశాల వార్షికోత్సవ నివేదిక చదివారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తాను ప్రొద్దుటూరు కు చెందిన మధ్యతరగతి వ్యక్తి గా జీవించి ఎందరో స్నేహితుల, గురువుల సహకారంతో ఈ ఆరోగ్య శాఖ మంత్రి పదవి దక్కిందన్నారు. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రస్థానం అమోఘమన్నారు. అకుంఠిత దీక్షతో కళాశాల ఈ స్థాయికి చేరడం, 75శాతం ప్లేస్ మెంట్స్ సాధించడం ప్రశంసనీయమన్నారు. నాణ్యమైన విద్యను అందించే ఎస్వీడిసి ప్రస్థానం భవిష్యత్తులో కూడా కొనసాగాలన్నారు. ప్రస్తుతం చదువుకొనే విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, స్టార్టప్స్ ఇండియా తో లక్షల్లో స్టార్టప్స్ వున్నాయని వివరించారు. 120 యూనికార్న్, ఫిన్ టెక్ లు ఎక్కువగా వున్నాయని తెలిపారు. ప్రస్తుతం మారిన పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులు చాలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వున్నాయని వివరించారు. భారత ఎకనామిని 11 నుండి 4వ స్థానానికి తెచ్చారని తెలిపారు. కళాశాల ఛైర్మన్ హరి నారాయణ మాట్లాడుతూ తమ కళాశాల మీద అభిమానంతో మంత్రి సత్య కుమార్ కళాశాల వార్షికోత్సవంలో భాగస్వామ్యం కావడం ఆనందకరమన్నారు. ప్రొద్దుటూరు ఆయనకు చెదరని జ్ఞాపకం, చెదరని స్నేహం, ఖ్యాతికి నిదర్శనమన్నారు. అన్నమయ్యకు శ్రీవారు వరమిచ్చిన రీతిలో తమ కార్యక్రమానికి మంత్రి వచ్చారని కొనియాడారు. తనకు కష్ట కాలంలో ఒంటేరు సహకారం అందించారని గుర్తు చేశారు. తమ కళాశాల 20 సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో సమస్యలు వస్తే తనకు అండగా నిలిచింది మిత్రులే అన్నారు. దాదాపు 73 మంది విద్యార్థులతో ప్రారంభమైన తమ కళాశాల ప్రస్తుతం మిగిలిన డిగ్రీ కళాశాలల కన్నా అధిక విద్యార్థులు వుండటం ఆనందకరమన్నారు. దీని వెనుక కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి వుందన్నారు. కళాశాలను భవిష్యత్తులో తన కుమారుడు పృధ్వీ నారాయణ నడిపిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఉపాధ్యాయ సంఘాల వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మాజీ భారత ఉప రాష్ట్రపతి నడియాడే గ్రంథాలయం, స్వాభిమానం, స్వయంకృషి కలిగిన వ్యక్తి మంత్రి సత్య కుమార్ అన్నారు. మంత్రి సత్య కుమార్ కష్ట పడే స్వభావం, వ్యక్తిత్వాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి ప్రసంగించారు. నారాయణ విద్యాసంస్థల ఛైర్మన్ లక్ష్మినారాయణ, ఆయన సతీమణి లక్ష్మి, మాజీ ఎంపిపి రాఘవరెడ్డి, కడప శ్రీహరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ఎస్వీడిసి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యంకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కడప జిల్లా, వేంపల్లె కు చెందిన ధన లక్ష్మి మెడికల్ స్టోర్స్ యజమాని సుబ్ర మణ్యం గురువారం స్వర్గస్థులు అయ్యారు. ఆయన భౌతిక కాయానికి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్. తు లసి రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్, రమణ, నాగరాజు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. సుబ్రమణ్యం పవిత్రాత్మ కు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# చేతి పంపు బోరింగులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి : సిపిఐ డిమాండ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలో 17 పంచాయతీల్లో చేతిపంపు బోరింగులు చాలా వరకు రిపేర్లు చేయక చెడిపోయి ఉన్నాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ప్రతి పంచాయతీకి రెండు బోరింగులు చొప్పున 50 బోరింగులను ఏర్పాటు చేయాలని మండల అభివృద్ధి కార్యాలయంలో ఏవోకు సిపిఐ బృందం వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి పిడుగు మస్తాన్, రవికుమార్‌లు మాట్లాడుతూ గతంలో బోరింగ్ మెకానికల్ ద్వారా ఏ ఏ గ్రామాలలో రిపేరు ఉన్నాయి అని ఎప్పటికప్పుడు తెలుసుకొని మరమ్మతులు చేయించడం జరుగుతూఉండేది. కానీ ఇప్పుడు అలాంటివి ఏమీ చేయకపోవడం వలన ప్రజలకు నీటి సమస్య తీవ్రమైనది. ప్రధానంగా బూరగమానుపల్లె నుండి గానుగ పెంట వరకు స్మశానాల స్థలాల వద్ద, అలాగే నిత్యం ప్రజలు ఉండే ప్రాంతాలలో చేతి పంపు బోరింగ్ లు ఉండేవి. కానీ ఏ ఒక్క బోరు కూడా రిపేరు చేయకపోవడం, కొత్త బోరింగ్ లు వేయకపోవడం వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పశువులు ఇబ్బంది పడుతున్నాయి. అందువలన మండల అభివృద్ధి అధికారులు 17 పంచాయతీల్లో ఏ ఏ పంచాయతీల్లో బోరింగుల అవసరాన్ని గుర్తించి, నూతన బోరింగులకు అనుమతులు తీసుకురావాలని, పాత బోరింగులు రిపేరి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, చెన్నయ్య, ఫిరోజ్,, వీరయ్య, నరసింహులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కడపను డయేరియా రహిత జిల్లాగా మార్చాలి...!

### జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ జిల్లాకు డయేరియా రహిత, ఆరోగ్యసహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి... ఏప్రిల్ 15 నుండి డయేరియా (అతిసార) నియంత్రణ క్యాంపెన్ పై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విస్తృతంగా చేపట్టి విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీతో.. నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు మైక్రో ప్లాన్ అమలు చేయాలన్నారు. జిల్లాలో అతిసార కేసుల వ్యాప్తి అరికట్టేందుకు కమ్యూనికేషన్ స్ట్రాటజీ/మానిటరింగ్ మెకానిజం అత్యంత ముఖ్యంగా అమలు చేయాలన్నారు. ఈ విషయమై వర్క్‌షాప్ నిర్వహించాలని, డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి.. ఆశా వర్కర్ ల ద్వారా తక్కువ బరువున్న చిన్నారులకు జింక్ ప్యాకెట్లను అందించాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఐఈసి యాక్టివిటీలను చేపట్టాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో పారిశుధ్య పరిరక్షణా చర్యలు చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ అధికారులు, గ్రామీణ నీటిసరఫరా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్‌వాడీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు/జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారుల్లో గ్రోత్ మానిటరింగ్ నిర్వహించడంపై అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం మరియు తక్కువ బరువున్న పిల్లలకు పోషకాహారం అందించడం చేయాలన్నారు. ఎక్కడా అతిసార, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అనుబంధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పకడ్బందీగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం క్యాంపెయిన్ కు సంబంధించిన గాడ్ పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో.. డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఇంచార్జ్ డిపివో ఖాదర్ బాషా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, ఎపిడమాలజిస్ట్ ఖాజా మోహిద్దీన్, ఐఎంఏ వైద్యులు, డిఆర్డీఏ, ఐసిడిఎస్, పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యు ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు సీఐగా కృష్ణారెడ్డి



**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎం.కృష్ణారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండ లంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తా మన్నారు. అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపు తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# రస్తాను ఆక్రమణపై గొంటువారిపల్లె గ్రామ రైతులు తహసీల్దార్ వెంకటసుబ్బయ్యకు వినతి



**కాశినాయన మేజర్‌న్యూస్:** శ్రీ అవధూత కాశీనాయన మండలం గొంటువారిపల్లె గ్రామ రెవెన్యూ పొలాలకు ఉన్న రస్తాను కొంచం కొంచంగా ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. సుమారు 20 అడుగుల వెడల్పు ఉన్న రస్తా కాస్త 9-10 అడుగులకు పరిమితమైనది. గ్రామములో సర్వే నెంబర్ 90,91 మరియు 180 లో గ్రామ సచివాలయం దగ్గర నుంచి రాళ్ళవాగు వరకు సుమారు 3.09 సెంట్లు ఉన్న రస్తా ను ఇరువైపుల పొలాల వారు పట్టా భూముల్లో కలుపుకొని(ఆక్రమించుకొని) రాతి గోడలు నిర్మించుకున్నారని వాపోయారు. పూర్తిగా 20 అడుగులు ఉన్న దారిని చిన్నదిగా చేశారు. దారి చిన్నదవటంతో పశువులు, గొర్రెల కాపరులు, మరియు రైతులు పొలాల్లో పండిన పంటలను ఇంటికి తీసుకొని వచ్చేదానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ దారివెంబడి ట్రాక్టర్ వెళితే, మనిషి కూడా తొలిగేదానికి లేదని, మా పొలాలకు ఉన్న దారులు కనుమరుగయ్యేలా ఉన్నాయన్నారు. కాసినాయన తహసీల్దార్ స్పందించి పూర్తిస్థాయిలో సర్వే చేసి, హద్దులు నిర్ణయించి ప్రభుత్వ రస్తాను ఇరువైపులా ఆక్రమనలు తొలగించి రైతులకు న్యాయం చేయగలరు అని గొంటు

# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పల్లె నిద్ర : ఎస్.ఐ. బి.రామక్రిష్ణ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాలలో ఉన్నటువంటి ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే పల్లెనిద్ర కార్యక్రమాన్ని కడప జిల్లా ఎస్పీ ఇజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని అట్లూరు మండల ఎస్సై బి రామక్రిష్ణ తెలిపారు మండలంలోని కమలకూరు గ్రామంలో బుధవారం రాత్రి సిబ్బందితో కలిసి పల్లెనిద్రను చేశారు ఈ సందర్భంగా ప్రజలతో జరిగిన సమావేశంలో ఎస్సై రామకృష్ణ వారి సమస్యలను తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలు, చెడు వ్యసనాలతో ఉన్న వ్యక్తుల సమాచారం తెలుసుకున్నారు సమాజంలో సైబర్ నేరాలు జరిగే తీరును వివరించిన ఎస్సై ప్రజలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పాటించాల్సిన నిబంధనలు, ప్రయాణ సమయంలో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. మహిళలు చిన్నారులకు పోలీస్ రక్షణగా ఉంటుందని, ఎవరైనా వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినా వేధించినా కూడా చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని ఎస్సై రామక్రిష్ణ హెచ్చరించారు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు 112 నెంబర్ కు తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు

# వర్షం.. వర్షం

## ఎండ నుండి ఉపశమనం



కడప - మేజర్‌న్యూస్: నగరంలో ఉన్నపలంగా గురువారం మధ్యాహ్నం 2:40 నుండి 3 20 వరకు ఉరుములతో కూడిన వర్షం కురిసింది. మండుతున్న ఎండలకు తల్లడిల్లుతున్న ప్రజలకు ఒక్కసారిగా వర్షం కురియడంతో వాతావరణం చల్లబడడంతో ఎండ నుండి ఉపశమనం పొందారు. ఉరుములు, మెరుపులతో 40 నిమిషాలు వర్షం కురవడంతో ప్రజలు ఎక్కడ పిడుగులు పడతాయి అన్న భయంతో కాసేపు ఇండ్లకే పరిమితమయ్యారు. విశ్వనాథపురం రైల్వే అండర్ బ్రిడ్జిలో వర్షం నీరు అధికంగా చేరడంతో వాహన రాకపోకలు గంటపాటు పూర్తిగా స్తంభించాయి. కార్పొరేషన్ సిబ్బంది, వర్షపు నీటిని తోడేయడంతో వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. ఆర్టీసీ బస్టాండ్ వద్ద, రైల్వే స్టేషన్ రోడ్డు పై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు అసౌకర్యంగా రాకపోకలు కొనసాగించగా తప్పలేదు. ఏది ఏమైనాప్పటికీ వర్షం రాక వల్ల ఎండ, ఉక్కపోతల నుండి ఉపశమనం కలిగింది.

## నకిలీ ఫోన్ పే యాప్ దొంగలు అరెస్ట్



చాపాడు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నక్కలదిన్నె రోడ్డులో గల శ్రీ పెంచల నరసింహ జనరల్ స్టోర్ లో మార్చి 30వ తేదీన నకిలీ ఫోన్ పే యాప్ తో మోసం చేసిన కేసుకు సంభందించిన ముగ్గురుని చాపాడు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వారివద్ద నుండి ఒక మొబైల్ ఫోన్, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు. వారిలో 1, చాపాడు గ్రామం నక్కలదిన్నె రోడ్డులో నివాసమున్న బోగాది కుమారుడు ముత్యాల శివ శంకర్ (24), 2, చాపాడు మండలం సీతారామపురం గ్రామానికి చెందిన తిరుపతయ్య కుమారుడు గుజ్జు సాయి (26), 3, చాపాడు మండలం లక్ష్మీపేట గ్రామానికి చెందిన భూమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి కుమారుడు వీరాంజనేయ రెడ్డి( 23)ఉన్నారు. పై ముద్దాయిలు గతంలో వివిధ పోలీస్ స్టేషన్ లలో క్రిమినల్ కేసులు కలిగి చాపాడు నందు గల ఒక కిరాణా షాపు నందు నకిలీ ఫోన్ పే యాప్ ఉపయోగించి మూడు నెలల నుండి సరుకులు కొంటు వ్యాపారస్తునికి మోసం చేసి, కత్తితో బెదిరించి, బలవంతంగా సరుకులు లాక్కొని పారిపోయిన వారిని అరెస్టు చేయడమైనదని చాపాడు ట్రైని డిఎస్పి భవాని తెలిపారు. దొంగలను పట్టుకున్న వారిలో ఎస్ ఐ చిన్న పెద్దయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

## తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలి




వల్లూరు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతిపరిధిలో తడి పొడి చెత్తను సేకరించడంలో వేరువేరుగా చేయాలని గ్రీన్ అంబాసిడర్స్ గ్గార్డ్సుకు ఆర్‌పి దేవేందర్ రెడ్డి శిక్షణ ఇచ్చారు గురువారం మండల కేంద్రమైన వల్లూరులోని చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం వద్ద ఎర్రగుంట్ల మండలం గ్రీన్ అంబాసిడర్స్ గార్డ్స్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొ న్నారు. తడి చెత్త పొడి చెత్త సేకరించే విధానం పరిసరాల పరిశుభ్రత చెత్త నుండి సంపద తయారు చేయడం వంటి అంశాలపై వివరించారు శిక్షణలో తెలిపిన అంశాలను తెలుసుకొని అవగాహనతో పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రంతుల్లయ్య వల్లూరు మేజర్ గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాసులు ఎర్రగుంట మండల గ్రామ పంచాయతి కార్యద ర్శులు పాల్గొన్నారు.

# కరువు మండలంగా ప్రకటించేందుకు కృషి చేస్తా

### టిడిపి తెలుగు రైతు పార్లమెంటరి కార్యదర్శి జగన్



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో రాజు పాళెంలేదని మండలాన్ని కరువుగా ప్రకటించేందుకు కృషి చేస్తానని టిడిపికడప పార్లమెంటరి తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి అన్నారు ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ తో మాట్లాడించి రాజుపాళెం మండలాన్ని కరువు మం డలంగా ప్రకటించేందుకు పాటుపడతామన్నారు పొరుగునే ఉన్నమండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చారని అయితే రాజుపాళెం మండలం లేద న్నారు. గత రెండు మూడేళ్లుగా సరైన వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాజుపాళెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు గత 2023 ఖరీఫ్ రబిలో రైతులు పత్తి శనగ పంట సాగు చేసి వర్షాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు గత ప్రభుత్వం జీరో పంటల బీమా చేయించారని పంటల బీమా పరిహారానికి చర్యలు తీసుకోలేదన్నారు రైతుల పరిస్థితిని గమనించి పంటల బీమా పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి : డిపిఓ రాజ్యలక్ష్మి




చెన్నూరు మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థలా నిర్వహణపై ఈఓపిఅర్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఖాజీపేట మండలానికి చెం దిన పంచాయతీ కార్యదర్శులకు, హరిత రాయబారులకు నిర్వహిస్తున్న (హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ) శిక్షణ కార్యక్రమాని డిపిఓ రాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా డిపిఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను వివరిం చారు. ఆయా గ్రామ పంచాయతీలలో ప్లాస్టిక్ వాడకాని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఈఓపిఅర్డి సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం పాటించాల్సిన పద్ధతులు గురించి,ఘన ద్రవ వ్యర్థాలను ఎలా వేరు చేయాలి చెత్త నుండి సంపద తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు అంధకారం

(మొదటి పేజీ తరువాయి)

అంతేగాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువత కీలకమని, ఎవరూ మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు. కళాశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా కూడా ఉంచుతామన్నారు. సమాజాన్ని కాపాడాల్సిన యువత బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లి దండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్ర మంలో కాలేజి ప్రిన్సిపాల్ డా. వి.ఎస్.ఎస్ మూర్తి, , ఎన్.ఎస్.ఎస్ పి.ఓ బి. లక్షుమయ్య, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినీలను కళాశాలలో చేర్పించడమే లక్ష్యం

### ఆటో ద్వారా ముమ్మర ప్రచారం



వల్లూరు, మేజర్‌న్యూస్: ఫీజులు చెల్లించి తమ విద్యార్థినిలను ఎక్కడో చేర్పించడం కంటే ఆహ్లాదకరమైన కస్తూరిబా ఉన్నత పాఠశాల కళా శాలలో చేర్పించడం మంచిదని వల్లూరు కస్తూరిబాకళాశాల ప్రిన్సిపల్ నషిం మునిషా పేర్కొన్నారు గురువారం ఆటోలో ఉపాధ్యాయుని బృందంతో కలిసి కమలాపురం తదితర ప్రాంతాల్లో ఉన్నత పాఠశాల కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించారు చుట్టుపక్కల ప్రాంతాల్లోని జడ్పీ ఉన్నత పాఠ శాల తల్లిదండ్రులను కలిసి ఆన్ లైన్ లో అడ్మిషన్ల నమోదు కోసం తక్కువ కాల వ్యవధి ఉందని వీలైనంత తొందరగా అడ్మిషన్లు నమోదు చేయించుకో వాలని కోరారు బాలికలకు మంచి విద్యను అందించే బాధ్యత తమపై ఉందన్నారు.

# చేతులెత్తేసిన ఖాజీపేట సిఐ

(మొదటి పేజీ తరువాయి)



కానీ రాజకీయ కారణాల దృష్ట్యా అది నోచుకోలేదు. తిరిగి గ్రామస్తులం దరూ ఈ దినం గుడి ప్రతిష్ట విషయమై అంకాలమ్మ గుడి దేవస్థానం నందు గ్రామస్తులు చర్చించుకుని ఉండగా పోలీసులు అక్కడికి వెళ్లి గుడి ప్రతిష్ట చేయడానికి వీలు లేదని గుడికి సంబంధించిన లెక్కపద్దులు తెలియచెప్పా లని అందుకు చందా శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు మీరు స్టేషన్ వద్దకు రావాల్సి ఉందని చెప్పి గ్రామస్తులను కోరారు. దీనితో మేము నిర్మించుకున్న పొడిలో విగ్రహ ప్రతిష్ట చేసుకోకుండా ఎన్నిసార్లు ఇలా సిఐ గారు శాసనసభ్యులు ఎలా అడ్డుపడతారు అంటూ గ్రామస్తులు మూడు ట్రాక్టర్లలో వంద మందికి పైగా ఖాజీపేట పోలీస్ స్టేషనుకు వచ్చి ధర్నా నిర్వహించారు. అయినప్పటికీ స్థానిక సీఐ శ్రీనివాసులు రెడ్డికే వత్తాసు పలకడంతో ఆగ్రహించిన గ్రామస్తులు డిఎస్పి గారికి ఫిర్యాదు చేయడానికి మైదుకూరు కి వెళ్లారు అక్కడ డిఎస్పి లేకపోవడంతో తిరిగి కాజీపేట పోలీస్ స్టేషన్కు వచ్చారు కాగా ఈ విరామంలో మధ్యవర్తిత్వాన్ని వహిస్తున్న వేమా రెడ్డి అనే వ్యక్తిని చందా శ్రీనివాసులు రెడ్డి అతని తమ్ముడు మా ఊరి విషయంలో నువ్వు ఎందుకు కలుగ చేసుకుంటావు అని గొడవకు దిగి దాడి చేయడంతో సమాచారాన్ని అందుకున్న గ్రామస్తులు తిరిగి స్టేషన్ వద్దకు వచ్చి ధర్నా చేశారు వేమారెడ్డి ఇచ్చిన ఫిర్యాదును సీఐ స్వీకరించకపోవడం దాడి చేసిన చందా శ్రీనివాసులు రెడ్డి పై ఎలాంటి చర్యలు సిఐ తీసుకోకపో వడంతో ఆగ్రహించిన గ్రామస్తులు స్టేషన్లో రాస్తారోకో చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మైదుకూరు సిఐ శ్రీధర్ఈ ప్రాంతానికి వెళ్లి గ్రామ ప్రజలతో చర్చించి గ్రామస్తులను శాంతింప జేశారు.

## 7న సర్వసభ్య సమావేశం

మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు సాధారణ సర్వసభ్య సమావేశం 7వ తేదీ నిర్వహిస్తున్నామని ఎంపిడివో శ్రీధర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మైదుకూరు మండల ప్రజా పరిషత్తు సమావేశ మందిరంలలో నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి మండలి పరిషత్ సభ్యులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖ లకు సంబంధిన అభివృద్ధి పథకాలపై చర్చించి మరింత మెరుగుకోసం తీసు కోవాల్సి నిర్ణయాలను చర్చించడం జరుగుతుందన్నారు.

## మంచినీటి చలివేంద్రం ప్రారంభోత్సవం



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ ఈరోజు శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయస్వామి దేవాలయం ఆధ్వర్యంలో 6,వ సంవత్సరం అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ వాకమల నర్సింహారెడ్డి, అర్బన్ సీఐ రాజగోపాల్,ఎస్ఐ సత్యనారాయణ, టిడిపి జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కనుమర్ల పూటీ రామచంద్ర వర ప్రసాద్, ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్, ఎపియుడబ్ల్యుజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, లకిడి విజయభాస్కర్ తో పాటు పలువురు చేతుల మీదుగా మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది

**మజ్జిగ వితరణ :** మంచినీటి చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భం గా కీర్తిశేషులు వల్లంకొండు సుబ్బరాయుడు శ్రీమతి కీర్తిశేషులు నారాయణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు వల్లంకొండు వెంకట రమణ వార్త విలేకరి వారి సహకారంతో పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహమ్మద్,పత్తి నరసింహ,జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) మదలపల్లె సత్యం, అనుమల శెట్టి సిద్దయ్య భార్గవ్ ఆశ్రమ నిర్వాహకులు రవికుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## సాయినాధునికి ప్రత్యేక పూజలు

### అన్నదాన కార్యక్రమం




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్త మాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందుల లో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాయి సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.

## బిషప్ తండ్రి గారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనండి

### విచారణ గురువు రెవ. ఫాదర్ కొత్త పల్లె మనోహర్ పిలుపు



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు ఆర్.సి.యం చర్చి ఆవరణలో విచారణ గురువులు ఫాదర్ కొత్తపల్లి మనోహర్ మాట్లాడుతూ కడప మేత్రాసనానికి చెందిన గురువు అదే పీఠానికి నూతన మేత్రానులుగా సగినాల పాల్ ప్రకాష్ తండ్రి, నియమింపబడిన, శుభ వేళ సందర్భంగా ఈ నెల 9 వ తేదీన కడప మేత్రాసనం డయాసిస్ కేంద్రం కడప నందు పీఠాదిపతుల పట్టాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించనున్న సందర్భంగా కలసపాడు విచారణలోని కతోలిక విశ్వాసులు సంఘ పెద్దలు విద్యార్థులు విద్యావంతులు పురుషులు స్త్రీలు విశ్వాసులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దైవాశీస్సులు పొందుటకు ప్రతి ఒక్కరూ పాల్గొని దైవ కార్య మహోత్సవములో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసి దైవ ఆశీస్సులు పొందగలరని విచారణ గురువు ఫాదర్ కొత్తపల్లె మనోహర్ తెలియ జేశారు. కార్యక్రమంలో విచారణ కమిటీ సభ్యులు, ఉపదేశలు గ్రామ పెద్దలు కథోలిక విశ్వాసులు ప్రజలందరూ ఈ దైవ కార్యము నందు కుటుంబంగా,ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఫాథర్ కొత్త పల్లె మనోహర్ పిలుపు ఇచ్చారు.



## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.దాసరి సుధ

బద్వేల్ టౌన్ మెజర్ న్యూస్ బద్వేల్ మున్సిపాలిటీ శ్రీ కృష్ణ దేవరాయ నగర్ నందు గలశ్రీ శ్రీ కాశి విశ్వేశ్వర స్పటిక శివాలయం వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వాన మేరకు దేవుడిని దర్శించుకొని,పూజ కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న గౌరవ ఎమ్మెల్యే డా. దాసరి సుధ అనంతరం ఆలయ కమిటీ వారు దుస్సాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి, జడ్.పి.చైర్మన్ రామ గోవింద రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,బద్వేల్ యం.పి. పి రామ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు పోలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ తో ఉపాధి అవకాశాలు మెండు రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహులు



వేంపల్లె,మేజర్ న్యూస్: డ్రైవింగ్ నేర్చుకోవడం వలన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండు ఉంటాయాని రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కాలేజీ రోడ్డులో ఉన్న దివ్వ రామంలో కవి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లో శిక్షణ పొందిన విద్యార్థులు బిఎన్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్రను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహులు మాట్లాడుతూ బిఎన్ఆర్ డ్రైవింగ్ పాఠశాల యాజమాన్యం దాతల సహకారంతో నిరుద్యోగులకు ఉచితంగా డ్రైవింగ్ నేర్పించడం సంతోషకరమని చెప్పారు. డ్రైవింగ్ నేర్చుకున్న వారు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. డ్రైవింగ్ నేర్చుకొనే సమయంలో మెళకులుగా నేర్చుకొని నైపుణ్యం ప్రదర్శించాలని కోరారు. డ్రైవింగ్ నేర్చుకున్న వారికి ఆయా రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయాని చెప్పారు. ఖాళీగా ఉన్న నిరుద్యోగ యవత, యవకులు డ్రైవింగ్ నేర్చుకొని ఉద్యోగాలు పొందడం వలన కుటుంబాలను పోషించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవి డ్యాన్స్ అకాడమీ నిర్వహకుడు కవి ప్రసాద్ రావు, విద్యార్థులు, బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం సహాయనిది పేదలకు ఒక వరం లాంటిది

### బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ సీఎం సహాయనిది పేదలకు ఒక వరం లాంటిదని లబ్ధిదారులకు గురువారం పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మారెడ్డి లతా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులును కూటమి ప్రభుత్వం అందిస్తుంది. అనంతరం చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన బిటెక్ రవి , లత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు శివాలయంలో మృత్యుంజయ హెూమం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మృత్యుంజయ హెూమం జరుగుతుందని ఆలయ ఈవో కే.రామ చంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులుహెూమాలలో పాల్గొని స్వామి అమ్మ వార్ల అనుగ్రహం పొందాలని సూచించారు.





## కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమాలోచనలు

కడప మేజర్ న్యూస్ ఇవాళ రాష్ట్ర పార్టీ కార్యాలయం, విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని, పార్టీ పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సయ్యద్ సలాహుద్దీన్, పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు అసెంబ్లీ కోఆర్డినేటర్ సింగం శివ మోహన్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ డాక్టర్ అన్వర్, ఘౌస్ పీర్, ముబారక్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ నేపథ్యంలో పార్టీ బలోపేతానికి అవసరమైన వ్యూహాలను అమలు చేయడానికి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.

# బోర్డు ఆదేశాల ప్రకారం క్లాసులు నిర్వహించాలి

## పిఎల్టీయు రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు


ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: బోర్డు ఆదేశాల ప్రకారం క్లాసులు నిర్వహించాలని పిఎల్టీయు రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ జూనియర్ కాలేజెస్ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను పాటించడానికి నిరకరిస్తున్నారని, వాస్తవానికి బోర్డు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 1వ తేది నుండి 24 వరకు అన్ని గ్రూప్ ల వారికీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం క్లాసులు నిర్వహించాలని, అందునా 15% సిలబస్ కూడా పూర్తి చేసే విధంగా టౌం టేబుల్ ను కూడా విడుదల చేయడం జరిగిందని వివరించారు. వాస్తవానికి ప్రైవేట్ యాజమాన్యం ప్రైవేట్ లెక్చరర్స్ కి జీతాలు ఇవ్వాల్సి వస్తుందనే దురుద్దేశంతో బోర్డు ఆదేశాలను ఉల్లంఘస్తున్నారని వివరించారు. జిల్లాలోని కొన్ని యాజమాన్యాలు సైన్స్ గ్రూప్ లకే అరకొరగా తరగతులు నిర్వహించే విధంగా పథకాలు రాచిస్తున్నారని, ఇలా బోర్డు ఆదేశాలను పాటించని కళాశాలల పై ఇంటర్మీడియట్ అధికారులను ఆర్జేడీ మరియు ఆర్ఐఓ లు జిల్లాలోని కళాశాలల్లో తనిఖీలు చేసి బోర్డు ఆదేశాలను పాటించని కళాశాలలకు ఐదు లక్షల జరిమానాతో పాటు వాటి గుర్తింపుని రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# పాలిసెట్ ఉచిత కోచింగ్

సింహాద్రిపురం సూర్య న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్ని కల్ కళాశాలలో ఏప్రిల్ రెండవ తేదీ నుండి పాలిసెట్ ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం అయ్యాయి కళాశాల ప్రిన్సిపల్ తాతాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అర్హత గల విద్యార్థులకు పాలిసెట్ ఉచితశిక్షణనుఅందిస్తున్నామని, అంతేకాకుండా అవసరమైన మెటీరియల్స్ విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఈఅవకాశాలను విద్యార్థిని విద్యా ర్థులు సద్వినియోగంచేసుకొని పాలిసెట్టిలో ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషిచేయాలని తెలియజేశారు మరిన్నివివరాలకోసం సింహాద్రిపురం పాలిటెక్ని కల్ కళాశాల ప్రిన్సిపాల్ తాతాజీని 9010222184 సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# ప్రజాబీష్టానికి వ్యతిరేకంగా చట్టం తెస్తున్న బిజెపి

## పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ అమాయకుల భూములు లాక్కొని కార్పొరేట్ శక్తులకు అప్పగిం చడమే బిజెపి చేసే పని అని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ఉత్తర ప్రదేశ్లో నేరం నిరూపితం కాకుం డానే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అమాయకుల ఇళ్లను కూల్చేస్తున్నారు అన్నారు. మైనార్టీలు హాయిగా ఉన్నప్పుడే ఈ దేశమైనా పురోగతి దశలోకి పరిగెడుతుంది అన్నారు. అది చరిత్ర చెబుతున్న సత్యం అని ఆయన అన్నారు. ఇప్పుడున్న వక్ఫ్ చట్టం వల్ల మొత్తం దేశమే ముస్లిముల చేతిలోకి వెళుతుందని హిందు వులను భయపెట్టి ప్రజాభీష్టా నికి వ్యతిరేకంగా చట్టం తెస్తున్నారు అన్నారు. దీని ఫలితం బిజెపి అనుభవిస్తుంది అన్నారు. ఈ చట్టానికి మద్దతు తెలిపిన ప్రాంతీయ పార్టీలు రేపు జవాబు దారీగా ఉండాల్సి వస్తుంది అన్నారు.

# 7, 8, 9 తేదీలలో జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయండి

## గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి




యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఇళ్ళు లేని పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు , గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఈనెల 7, 8, 9 తేదీలలో నిరాహార దీక్షలు చేపడు తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు ప్రభుత్వం టిడ్కో సంస్థ ద్వారా ఇండ్లు నిర్మాణం చేపట్టినా గత జగన్ ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అందజేయలేదని ఇప్పటికైనా టీడ్కో ఇండ్లు లబ్ధిదారులకు అందజేసి ఇండ్లు లేని పేదలకు న్యాయం చేయాలన్నారు . ఇండ్లు ఇంటి స్థలాలు లేక చాలామంది పేదలు బాడుగ ఇండ్లలో ఉంటున్నారని అర్హులను గుర్తించి ఇండ్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని వారు కోరారు . ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయించిందని అయితే కొన్ని షరతులు ఉన్నాయని అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలం ఇల్లు మంజూరు చేయాలని వారు కోరారు ఈ విషయంపై గత నెలలో అన్ని మండల రెవెన్యూ , జిల్లా కలెక్టర్ కు అర్జీలు సిపిఐ ఆధ్వర్యంలో అందజేశామని అర్జీలు అన్నింటినీ పరిశీలించి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం, ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 7 8 9 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని అర్హులైన వారందరూ దీక్షలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వి సుబ్బారెడ్డి సహాయ కార్యదర్శి ఎం ప్రసాదు , నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మనోహర్ బాబు , నాగేంద్ర ప్రసాదు , లక్ష్మీనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు

# ఉర్దూ స్కూలును అప్పర్ ప్రైమరీగా కొనసాగించాలి






కమలాపురం మేజర్ న్యూస్ నగర పంచాయతీ పరిధిలోని బీడీ కాలనీలో ఉన్న ఉర్దూ స్కూలును అప్పర్ ప్రైమరీ స్కూల్ గా కొనసాగించాలని బీడీ కాలనీకి చెందిన మహిళలు తెలిపారు గురువారం ఎంఈఓ బేబీకి వినతి పత్రం అందజేశారు అనంతరం బీడీ కాలనీలోని ఉర్దూ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998 నుంచి ఇక్కడ ఉర్దూ స్కూల్ ఏర్పాటు అయిందని అప్పటినుంచి ఎలిమెంట్ స్కూల్ గా ఏర్పాటు చేశారని అనంతరం అప్పర్ ప్రైమరీ స్కూల్ గా ఏర్పాటు చేశారన్నారు ప్రస్తుతము ఈ పాఠశాలలో 85 మంది విద్యార్థులు ఉన్నారని అలాంటి పాఠశాలను మళ్లీ ఎలిమెంట్ స్కూల్ గా మార్చడం చాలా బాధాకరమన్నారు చెన్నూరు మండలంలో 25 మంది విద్యార్థు లు ఉన్న పాఠశాలను అప్పర్ ప్రైమరీ పాఠశాలగా కొనసాగించినప్పుడు 85 మంది విద్యార్థులను మా పాఠశాలను ఎందుకు ఎలిమెంట్ స్కూల్ గా మార్చారని వారు ప్రశ్నించారు అప్పర్ ప్రైమర్ స్కూల్ ను ఎత్తివేసి ఇక్కడున్న ఆరు ఏడు తరగతులను దూర ప్రాంతంలో ఉన్న హైస్కూల్లో కలపాలని చూస్తున్నారని దాని వలన ఆడపిల్లలు అంత దూరం పోవాలంటే ఇబ్బంది కరంగా ఉంటుందన్నారు దీనివలన చాలామంది విద్యార్థినిలు చదువు చాలించే అవకాశం ఉందన్నారు ఈ ప్రాంతంలో చాలామంది బీడీ కార్మికులు పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని ఈ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారని నూతన గదులను కూడా నిర్మించారని ఇంతటి అవకాశమున్న ఈ పాఠశాలలో అప్పర్ ప్రైమరీ కొనసాగిస్తూ అదేవిధంగా ఈ స్కూల్నే హైస్కూల్ ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు తెలిపారు ఈ ప్రాంతంలో ఎలిమెంట్ స్కూల్ ను ఏర్పాటు చేస్తామంటే మా పిల్లలను పాఠశాలకు పంపమని కరాకండిగా తెలుపుతున్నా మన్నారు ఈ విషయమై ఎంఈఓ బేబీకి మెమొన్నమిచ్చామని ఈ ప్రాంతంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ కొనసాగించేందుకు ప్రతిపాదన పంపుతామని ఆమె తెలిపిందన్నారు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోండి

## - యువ న్యాయవాదులకు ఐఏఎల్ పిలుపు




కడప. సిటీ మేజర్ న్యూస్ ఈనెల 5న కడప జిల్లా కోర్టులో గల కడప బార్ అసోసియేషన్ హాలులో భారత న్యాయ వాదుల సంఘం (ఐ ఏ ఎల్) జరపతలపెట్టిన జూనియర్ సివిల్ జడ్జ మాడల్ పరీక్షను యువ న్యాయవాదులందరూ వ్రాసి సద్వినియో గం చేసుకోవాలని భారత న్యాయవాదుల సంఘం కడప అన్న మయ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సి. సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి విజయ మారుతి రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బసవతారకం లా కాలేజీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షను ఒకే రోజు ఈనెల 5న నిర్వహిస్తోందని, ఈ నెల 16న జరగబోతున్న జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షకు హాజరుకోబోతున్న యువ న్యాయవాదు లు అందరికీ కూడా ఈ మోడల్ టెస్ట్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారన్నారు. కడప జిల్లా కేంద్రంలోని కడప బార్ అసోసియేషన్ హాలులో ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 వరకు ఈ మోడల్ పరీక్షను నిర్వహిస్తామని వారు తెలియజేశారు. మోడల్ పేపర్ ను ఐఏ ల్ కు చెందిన రిటైర్డ్ జడ్జిలు, సీనియర్ న్యాయవాదులు తయారు చేశారని న్యాయమూర్తుల నోటిఫికేషన్ వచ్చినప్పుడల్లా ప్రతిసారి మోడల్ పరీక్ష ను ఐఏఎల్ నిర్వహిస్తోందని వారన్నారు. మోడల్ పరీక్షకు హాజరు కాదల్చుకున్నవారు 7013740055, 9963328876 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి ఈనెల 4న సాయంత్రం లోపు పేరు నమోదు చేయించుకోవాలని వారు కోరారు.



# నగర పంచాయతీ కార్యాలయం నందు జాబ్ మేళా

యర్రగుంట్ల మేజర్ న్యూస్ మున్సిపల్ పరిధిలోని మహిళలకు స్వయం ఉపాధి కోసం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. గురువారం జాబ్ మేళా ను మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శేష ఫణి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ సంస్థ పులివెందుల పట్టణంలో వస్త్రాల తయారీపై శిక్షణను అందిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు స్వయం ఉ పాధి కల్పించడానికి ఈ ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ సంస్థ శిక్షణ కార్యక్రమం తో పాటు ఉపాధి అందిస్తున్నారని అన్నారు. ఈ జాబ్ మేళా ఎంపిక అయిన వారు యర్రగుంట్ల నుంచి పులివెందుల వరకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నారని అన్నారు. ఈ జాబ్ మేళాకు సుమారు 75 మంది పైగా మహిళలు పాల్గొని జాబ్ మేళాకు దరఖాస్తు చేసుకున్నారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి నాగేంద్ర,సివోలు హరిత, వసంత్ రెడ్డి, ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ సంస్థ హెచ్ఎర్ మేనేజర్ ప్రభాకర్, అడ్మిన్ కిరణ్ లతోపాటు మహిళలు పాల్గొన్నారు.



## ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటించని ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ రాష్ట్రంలో ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 24వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలి. కానీ కడప జిల్లాలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలో క్లాసులు నిర్వహించకుండా బోర్డు ఆదేశాలను లెక్కచేయకుండా ఉండడం దారుణమని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంటా వెంకటయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాసులు నిర్వహిస్తే ప్రైవేట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వాల్సి వస్తుందని క్లాస్ నిర్వహించకుండా ఉండడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి క్లాసులు నిర్వహించి ప్రైవేట్ లెక్చరర్ ల కు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు టీచర్లు లెక్చరర్లు పాల్గొన్నారు

## బద్వేలు స్లం ఏరియా ప్రజల మౌలిక సౌకర్యాలు వెంటనే కల్పించాలి సిపిఎం

బద్వేలు పట్టణ పరిధిలోని స్లమ్ ఏరియాల్లో ఉన్న నిరుపేదలకు కనీస మౌలిక సౌకర్యాలు అయినా నీరు, ఇంటి పట్టా, రోడ్డు, కరెంటు మీటర్లు, డోర్ నెంబర్లు, పక్కా బిల్డింగులు, అంగన్వాడి సెంటర్లు, ప్రాథమిక పాఠశాల, డ్రైనేజీ కాలవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్మశాన వాటికలు కల్పించాలని కోరుతూ బద్వేలు పట్టణంలోని పాత మున్సిపాలిటీ ఆఫీసు కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిరుపేదలు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి "ధర్నా" నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... బద్వేలు పట్టణం లోని సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, జ్యోతి బోస్ కాలనీ, మార్తమ్మ కాలనీ తదితర స్లమ్ ఏరియాలలో సుమారు పదివేల మందికి పైగా నిరుపేదలు కాయ కష్టం చేసుకొని జీవిస్తున్నారని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో అణిచివేతకు గురవుతున్న సామాజిక వర్గాలు,కరపత్రం గ్రామీణ ధనిక పెత్తందారుల దౌర్జన్యాలు, హింసను ప్రతిఘటించలేక, పట్టణ బాటపడుతున్నారని వారు అన్నారు. గత 30 సంవత్సరాల లోనే బద్వేలు పట్టణం జనాభా గ్రామీణ వలసలతో తీవ్రంగా పెరిగిందన్నారు. రాజ్యాంగం, చట్టం ప్రకారం బద్వేల్ పట్టణంలోని నిరుపేదలందరికీ మంచినీరు తక్షణం అందించాలన్నారు. పేదల నివసించే కాలనీలకు స్మశాన వాటికలో కు కనీస మౌలిక



సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కే.శీను, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా, పట్టణ కమిటీ సభ్యులు ఎం.చిన్ని , మోక్షమ్మ,ఊ షరీఫ్, అనంతమ్మ , ఖైరున్నీ, రాయప్ప , సుబ్బరాయుడు, శివ, బద్వేల్ రూరల్ కన్వీనర్ బి.వెంకటేష్, అట్లూరు మండల కన్వీనర్ ఈ.రమణయ్య, పి.రవిచంద్ర, బద్వేల్ మండల శాఖ కార్యదర్శి ఎం.ఓబులేసు, బి కోడూరు మండల కార్యదర్శి ఆర్.ఓబయ్య, పట్టణ శాఖ కార్యదర్శిలు బాలమ్మ, ప్రసాదు, కొండయ్య, ఆదిల్, మల్లికార్జున, కథానాయకుడు పొట్టి భాష, యు రత్నమ్మ సిద్ధమ్మ, సిద్ధమ్మ, సుభాన్ బి, రామలక్ష్మమ్మ, శీను, యువరాజ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సుధాకర్, సుధాకర్, ఫాతిమా, రమణారెడ్డి స్థానిక స్లమ్మి ఏరియా ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ మనోహర్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందించిన సతీష్



వ్ులివెందుల మేజర్ న్యూస్ తన అభిమాన నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫొటోతో అత్యంత సుందరంగా రూపొందించిన వివాహ ఆహ్వాన పత్రికను గురువారం హైదరాబాద్ లోని వైఎస్ మనోహర్ రెడ్డి నివాసం నందు వైఎస్సార్సీపీ సంయుక్త కార్యదర్శి ప్రణీత్ ఆధ్వర్యంలో వైఎస్ మనోహర్ రెడ్డి తన వివాహానికి తప్పక హాజరు కావాలని కోరుతూ పత్రికను సతీష్ అందజేశారు అనంతరం వైయస్ మనో హర్ రెడ్డి సానుకూలంగా స్పందించి వివాహ వేడుక లకు తప్పనిసరిగా హాజరవుతారని వారికి తెలిపారు.

## బలపనూరులో ఫ్రైడే- డ్రైడే పై అవగాహన

### సబ్-యూనిట్ అధికారి: సిద్దయ్య



సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బలపనూరు గ్రామములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించి, ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చును. అని ఫ్రైడే- డ్రైడే పాటించుట వలన దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని, డ్రైడే పాటించు విధానం. మన ఇంటి లోపల బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గుడ్లు పెట్టును, దోమ గుడ్ల నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. లార్వా దోమగా మారక ముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి కడిగి ఆరబెట్టవలయును, ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. మనం సాధారణంగా ప్రతి శుక్రవారం ఇంటిని శుభ్రపరచుకుంటాం అందులో భాగంగా పైన తెలిపిన విధంగా వారమునకు ఒకసారి తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వాదశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చులేని విధానం సులభముగా చేసుకొనవచ్చును. -ఎటువంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణం కలుషితం ఉండదు. ఊరిలో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించిన యెడల దోమల్ని సమర్థవంతంగా అరికట్టవచ్చని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో హెల్త్ సూపర్ వైజర్ ఖలీల్ బాషా, ఆరోగ్య కార్యకర్త గంగా దేవి,ఆశా కార్యకర్తలు శివ కామేశ్వరీ, సుదేష్ణ, శైలజ మొదలగు వారు పాల్గొన్నారు

## ప్రైవేటు అధ్యాపకులకు 13 నెలల వేతనం ఇవ్వాలి : డివైఎఫ్ఐ




జమ్మలమడుగు(ప్రొద్దుటూర్)మేజర్ న్యూస్: జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులకు 13 నెలల వేతనం చెల్లించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు గురువారం నాడు ప్రొద్దుటూరులో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లో ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న అధ్యాపకులతో వెట్టిచాకిరి చేస్తించుకుంటున్నారని అన్నారు. శ్రమకు తగ్గ వేతనం లేక ప్రైవేటు ఉపాధ్యాయులు సతమతం అవుతున్నారని అన్నారు. యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద సంవత్సరానికి ఫీజులు వసూలు చేస్తూ ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇచ్చి సరిపెడులుతున్నారని. పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు ర్యాంకులు రావాలన్న,స్కూల్స్,కాలేజీలలో అడ్మిషన్ లు పెరగాలన్న కీలక భూమిక అందులో పని చేస్తున్న సిబ్బందిదే అన్నారు. కనీస సౌకర్యాలకు నోచుకోని జీవితాలు ప్రైవేటు విద్యాసంస్థల పనిచేస్తున్న ఉపాధ్యాయులు ది అన్నారు. కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అంటివి ఏవి లేకుండా ఉద్యోగ భద్రత కూడా లేకుండా సంవత్సరాల తరబడి పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తూ ఉన్న వాళ్లకు గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వాలు సైతం ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన వారిని ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వమైన ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల ఆలకించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ కుమార్,విశ్వనాథ్ లు పాల్గొన్నారు.



## భోజనం, మజ్జిగ పంపిణీ

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :ఇమ్మానియేల్ గాడ్ విజన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు భోజనం మరియు మజ్జిగ బాటిల్ పంపించడం జరిగింది. ప్రెసిడెంట్ పాస్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇలా చేయడం సంతోషంగా ఉంది ఉష్ణోగ్రత వల్ల మజ్జిగ ప్యాకెట్లు,మజ్జిగ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది అని సంతోషించారు. బిషప్ సంతోష్ విజయ్ కుమార్ (ఆంగ్లికన్ ఎపిస్కోపల్ చర్చ్) మాట్లాడుతూ నేను ఆకలి గొంటీ ని మీరు నాకు ఆహారం పెట్టేది ఎప్పుడయ్యా అంటే ఇదిగో ఏమి లేని వారికి పెట్టడమే నాకు పెట్టినట్లు అని చెప్పబడిన వాక్య సందేశం ప్రకారం నిరశ్రాయులకు పెట్టడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రవీణ్,పాస్టర్ జయపాల్,పాస్టర్ దుళ్ళ డేవిడ్,బ్రదర్ పురుషోత్తం కొంతమంది పాస్టర్లు పాల్గొన్నారు.

# రెండు పండ్లు ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి



మైలవరం మేజర్ న్యూస్:మండల పరిధిలోని వద్దిరాల సుంకులమ్మ తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు పండ్లు బండలాగుడు గురువారం ఉదయం పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ నారాయణరెడ్డి. ఉత్కంఠ బరితంగా ఎడ్ల పోటీలు జరుగాయి.ఎడ్ల పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి చూడటానికి వచ్చారు.దూర ప్రాంతాల నుండి కూడా వేలాదిమంది వచ్చారు.వచ్చిన వారికి ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి వృషభ రాజుల విజేతలకు బహుమతులు విజేతలకు అందించారు.మొదటి బహుమతి బచ్చాల భాస్కర్ రెడ్డి (సర్పంచ్) పూలేటి పల్లె 3550 సత్యసాయి జిల్లా, రెండవ బహుమతి సంజయ్ కుమార్ గడిగరేవుల నంద్యాల జిల్లా 3321, మూడవ బహుమతి నాగజ్యోతి ఆకుమల్ల నంద్యాల జిల్లా 3178, నాలుగవ బహుమతి దక్షిత్ వెంగళపల్లి అంకాలు యాదవ్ తురకపల్లె 3020, ఐదవ బహుమతి దాసప్ప ఓబుల దేవరపల్లి/తలారి రాముడు పెద్దపుజర్ల నంద్యాల జిల్లా2709, ఆరవ బహుమతి జమల్ భాష సింగవరం నంద్యాల జిల్లా2448, ఏడవ బహుమతి గుర్నాథ్ రెడ్డి ఆకుమల్ల/పరమేష్ రెడ్డి తురకపల్లి అనంతపురం జిల్లా2402 ,ఎనిమిదవ బహుమతి పృధ్వీరాజ్ కృష్ణాపురం అనంతపురం జిల్లా 2400,ఈ పోటీల నిర్వహణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తలవంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సూర్యాపెద్దిరాజు, మాజీ ఎంపీటీసీ గొల్లపల్లి నరసింహులు (మాజీ డీలర్) గొల్లపల్లె హుస్సేన్ రెడ్డి, అల్లంరాజు గంగాధర్ యాదవ్, దన్నవాడ గోవిందు, సింగనపల్లి నీలకంఠారెడ్డి, సింగనపల్లి ఉపేంద్ర నాథ్ రెడ్డి, శట్కారి గురవయ్య యాదవ్ ,దన్నవాడ పాపిరెడ్డి, వెంపలాకు బాలరాజు యాదవ్, అన్నెబోయిన కొండయ్య యాదవ్, కొర్రపాటి హరి రాయల్ (జడ్పీ హైస్కూల్ చైర్మన్)మైల లక్ష్మీనారాయణ యాదవ్, వద్దిరాల గడ్డం బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వేదికగా నవమి వేడుకలు

## 6న సీతారాములకళ్యాణం



రాజుపాళెం,మేజర్ న్యూస్: చారిత్రాత్మక శ్రీవేణుగోపాల స్వామి ఆలయం వేదికగా ఆర్కటవేముల గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్నారు ప్రతి ఏటా లాగానే సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు అందులో భాగంగా ఈనెల6వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు సీతా సమేత శ్రీ అశ్వర్థకోదండ రాముల వారి కళ్యాణం నిర్వహిస్తారు ఇక్కడికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం అదే రోజు సాయంత్రం 4,30 స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారు స్వామివారి కళ్యాణానికి పెద్ద ఎత్తున మహిళలుగ్రామ ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు

# శ్రీ ముకుంద ఆటో మొబైల్స్ ఏర్పాటు ప్రొద్దుటూరు ప్రజలకు ప్రయోజనకరం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: శ్రీ ముకుంద ఆటో మొబైల్స్ ఏర్పాటు ప్రొద్దుటూరు ప్రజలకు ప్రయోజనకరమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మైదుకూరు రోడ్డు ప్రతాప్ రెసిడెన్సీ ఎదురుగా శ్రీ ముకుంద ఆటోమొబైల్స్ ని ఆయన ప్రారంభించారు. అన్ని రకాల బైక్ స్పేర్ పార్ట్స్ ఇక్కడ లభిస్తాయని, అవసరమైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినీ హబ్ అధినేత బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బద్వేలి శ్రీనివాసుల రెడ్డి, బచ్చల ప్రతాప్, కుమార్ రెడ్డి, యాజమాన్యం ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# హౌసింగ్ బోర్డు కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని గోపవరం పంచాయితీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ పార్క్ నందు ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు వాకింగ్ వచ్చే వారికి పార్కులో ఓపెన్ జిమ్ ఆరోగ్యకరంగా ఉండేందుకు ఉపయోగపడుతుందని, ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు పొట్టు లక్ష్మీరెడ్డి, లక్ష్మణ్, ఈశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, తిరుమలరెడ్డి, జయరామిరెడ్డి, సునీల్, కొండయ్య, వెంకటరాముడు ఇతర నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి, అన్ని రైళ్లు ఆగేటట్లు చూడాలి

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

వేంపల్లె, మేజర్ న్యూస్: కడప జిల్లాలో చెన్నై – ముంబై రైలు మార్గం లో వున్న ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి, అక్కడ అన్ని రైళ్లను అపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు.ఒంటిమిట్ట లో అతి పురాతనమైన శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం వుంది.అందువల్ల ఒంటిమిట్ట రెండవ అయోధ్య గా పేరు గాంచింది.ఒంటిమిట్ట ను ఆంధ్రా భద్రాచలం అని కూడా పిలుస్తారు.శ్రీరామ భక్తులు నిత్యం తండోప తండాలుగా తరలి వస్తుంటారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఒంటిమిట్ట లో శ్రీ రామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తూ వుంది.ఈ దేవాలయం టిటిడి పరిధిలో ఉంది.ఇక్కడ రైల్వే స్టేషన్ వున్నప్పటికీ రైళ్లు ఆగనందున భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి తిరుమల, వెంకటాద్రి, రాయలసీమ, గుంటూర్ ఎక్స్ప్రెస్ తదితర అన్ని రైళ్లు ఆగేటట్లు రైల్వే శాఖ,రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.


**క్లీన్ ఎయిర్ సిటీగా కడప ఎంపిక కావడం హర్షణీయం**

కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన గాలి నాణ్యత నివేదికలో 42 పాయింట్లతో కడప నగరం రాష్ట్రం లోనే అత్యంత క్లీన్ ఎయిర్ సిటీగా ఎంపిక కావడం హర్షణీయం, అభినందనీయం. 52 పాయింట్లతో నెల్లూరు రెండవ స్థానం లో,56 పాయంట్ల తో కర్నూల్, ఒంగోల్ 3 వ స్థానం లో వుండగా,120 పాయింట్ల తో విశాఖ అట్టడుగున వుండడం గమనార్హం.

**కడప మెప్మాకు అభినందనలు**

కడప మెప్మాకు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కడం హర్షణీయం.

# ఛత్రపతి శివాజీకి నివాళులు



వేంపల్లె, మేజర్ న్యూస్: భరత మాత వీర పుత్రుడు మరాఠా సామ్రాజ్య యోధుడు, సౌర్యం, పరాక్రమం, ధర్మ పరిపాలనకు చిహ్నమైన మహా వీరుడు ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఆ యోధుని స్మృతికి ఘన నివాళులర్పించిన పులివెందుల నియోజవర్గ జనసేన పార్టీ నేత డాక్టర్ దాసరి రవిశంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ విధ్వంసానికి ఎదురొడ్డి, హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించి, సనాతన ధర్మాన్ని రక్షించి, దార్శనిక సుపరిపాలన మనకు అందించిన హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, వెంకటరమణ, చెన్నకృష్ణా రెడ్డి, జయచంద్ర, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ డ్రైవ్‌కు విస్తృత స్పందన

## రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అభ్యర్థుల హాజరు

పెండ్లిమర్రి మేజర్ న్యూస్.. యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కు విస్తృత స్పందన లభించింది. ప్రముఖ బయో కాన్ మల్టీ నేషనల్ కంపెనీ వైవియులో చేపట్టిన ఎంపికలకు తిరుపతి, వైజాగ్, గుంటూరు రాజమండ్రి బాపట్ల రాయ చోటి కడప జిల్లాల నుంచే కాక చత్తీస్ ఘడ్, ఒడిస్సా , తమిళ నాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి 500 మంది ఇంజనీరింగ్, డిగ్రీ పీజీ అర్హత గల అభ్యర్థులు హాజరయ్యారు. వైవియు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథ్ రెడ్డి , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ క్యాంపస్ డ్రైవ్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రముఖ బయోకాన్ కంపెనీ విశ్వ విద్యాలయం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి విజయ భారతి ఎంపికల ప్రక్రియను సమన్వయం చేశారు. బయోకాన్ కంపెనీ క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ లక్ష్మీనరసయ్య, హెచ్.ఆర్ విభాగ మేనేజర్ జయప్రకాష్, ఎస్సార్ డైరెక్టర్ జయభారత్, ఆపరేషన్ హెడ్ ఎన్ హెచ్ అశోక్, క్లస్టర్ హెడ్ రాజశేఖర్, హెచ్ ఆర్ విభాగ ఆర్ శరత్ విద్యార్థులకు మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఇందు లో 160 మంది అభ్యర్థులను కంపెనీ ప్రొడక్షన్



,క్వాలిటీ కంట్రోల్ ,ఇంజనీరింగ్ అండ్ మెయింటెనెన్స్ విభాగాలలో ఉద్యో గాలకు ఎంపిక చేశారు. తొలుత అప్రెంటిషిప్ ఉంటుందని అనంతరం ఏడాదికి రూ. 3.8 లక్షల ప్యాకేజీతో వేతనాలు ఇవ్వనున్నట్టు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథ్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యురాలు ప్రొఫెసర్ చంద్రమతి శంకర్, ప్లేస్మెంట్ సెల్లు ప్రతినిధులు డాక్టర్ లలిత, డాక్టర్ గణేష్ నాయక్, డాక్టర్ సుభోస్ చంద్ర, అధ్యాపక, బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.